ఆంధ్రపత్ర వివిధవ్యాసానుబంధం

మాకూ వున్నాయి స్వగతాలు

7

- అనాథ బాలుడు

శ్రీ త్రిపురనేని గోపీచంద్

నేను గదిలోకి వెళ్లాను. గదిలోనుంచి పారిపోవా లనిపించింది. బడిలోనుంచి పారిపోవా లనిపించింది. ఎక్కడికి? ఎవ్వరూకనిపించనిచోటుకీ, ఎవ్వరికీ కనుపడనిచోటుకీ పారిపోవా లనిపించింది. మా అమ్మే వుంటే ఆమెను కావిలించుకొని ఏడ్చేవాణ్ణి. మొన్న వాళ్లబ్బాయికి ఏడువుపుస్తే వాళ్ల అమ్మ ఒళ్లోకి తలదూర్చి, పిరే తడిసేదాకా ఏడవలా? అట్లా ఏడ్చేవాణ్ణి. నాకు అమ్మ లేదు. ఎవరికి చెప్పుకొని ఏడ్చను?

అంతలో నాలో ఆబళ్లో చదువుకొనే పిల్లలు, రాముడూ, భీముడూ ఒచ్చారు. 'ఎందుకురా దొరగారు అడిగితే చెప్పలేదు' అన్నాడు రాముడు. 'దొరగారికే ఎదురు తిరిగావు. ఇక్కడనుంచి వెళ్ల గొడితే తిండికిలేక మాడి చస్తావు' అన్నాడు భీముడు. 'పోలీసువాళ్లు బొక్కలోకి తోస్తారు' అన్నాడు రాముడు.

నేను అట్లాగే నుంచున్నాను. నేను చేసినవని తప్పేనేమో! ఎందుకు చేశానో నాకే తెలియదు. దొరగారు అడిగిందానికి జవాబు చెపితే ఏం పోయింది? ఎన్నిసార్లు వారు అడగలేదు! ఎన్నిసార్లు నేను చెప్పలేదు. కాని ఈసారి నా కెందుకో జవాబు చెప్పబుద్ధి పుట్టలేదు. దొరగారికి కోపం వచ్చిందంటే వస్తుంది మరి!

జరిగినసంగతంతా ఒక్కసారి జ్ఞాపకానికి వచ్చింది నాకు. ఆపుకుందా మన్నా ఆగకుండా కళ్లనెంట నీళ్లుకారుతున్నాయి. ఈ లోకంలో అనేకమంది పిల్లలున్నారు. వాళ్లకులేని కష్టం నా కెందుకు వచ్చింది? ఈబళ్లో నాకుమల్లే తల్లి తండ్రి లేనివాళ్లు అనేకమంది చదువుకుంటున్నారు. వాళ్లెవ్వరూ నాకుమల్లే యాతనపడుతున్నవాళ్లు లేరు. వాళ్లునవ్వుతూ కేకలుపెడుతూ ఆడుకుంటూనే వుంటారు. నాకు మాత్రం ఆడుకో బుద్ధి అవదు. వాళ్లతో కలిసి వుండబుద్ధి అవదు కూడాను.

నేనొక పల్లెటూళ్లో పుట్టాను. అమ్మా, అయ్యా తప్ప నాకు తెలిసినంతవరకు, మాకు ముట్టాలెవ్వరూ ఆవూళ్లో లేరు. మా అయ్య ఎక్కడనుంచో బతకటానికి ఆవూరు వచ్చాడట. మా అయ్య కూలిచేసుకుంటూ వుండేవాడు. ఎక్కువగా రాళ్లుకొట్టేపనికి వెళ్లేవాడు. ఆ రాళ్లు కొట్టేపనిమీద ఒక మేస్త్రీ వుండేవాడు. ఆ మేస్త్రీ అప్పుడప్పుడూ మా ఇంటికి వచ్చిపోయేవాడు. ఆయనకు మా అమ్మ అంటే ఎక్కువ ఇష్టం. ఇల్లు జరగనప్పుడు ఆయన డబ్బుకూడా ఇస్తూ వుండేవాడు. ఆ మేస్త్రీ మా ఇంటికి రావటం మా అయ్యకు గిట్టేది కాదు.

ఒకరోజు ఆ మేస్త్రీఆయన మాఇంటికి వచ్చాడు. మా అమ్మా ఆయనా చాలాసేపు మాట్లాడుకుంటూ కూర్చున్నారు. అవ్వాళఏంజరిగిందో ఏమో, మా అమ్మ ఏడుస్తూ ఆయనకు ఏమేమో చెప్పింది. ఆయన మాఅమ్మను ఓదార్చాడు. వెళ్లేటప్పుడు కొద్దిగా డబ్బిచ్చి వెళ్లాడు. అర్ధరాత్రి ఎనిమిది గంటలకు మా అయ్య ఇంటికి వచ్చాడు. తప్పతాగి తూలుతూ వచ్చాడు. అది మామూలే. అట్లావచ్చి అమ్మతో కజ్జాపెట్టుకొని కొడుతూవుండటంకూడామామూలే.

వచ్చీ రాగటంతోనే, "వాడు ఎచ్చాడటే ఇక్కతికి?" అని అడిగాడు.

అయ్య ఎవర్ని గురించి అడుగుతున్నాడో అమ్మకు తెలుసు. "ఒచ్చాడు" అంది అమ్మ.

"వాడితో ఏమేమి చెప్పావ్?" అని అడిగాడు అయ్య.

"చెప్పటానికి ఏముంది? నీకోసమే ఒచ్చాడు. నన్నడిగాడు. లేదన్నాను. వెళ్లిపోతూడు" అంది అమ్మ.

"అబద్ధాలు ఆడతావటే నాతో! నిన్ను కట్టుకుంది వాడా, నేనా?" అని మీదపడి కొట్టాడు అమ్మని. గొంతు పట్టుకొని నురిమాడు. అమ్మ కుక్కిమంచంమీద అట్లాగే ఒరిగింది. చూరొగ్గి వున్న కొడవలిలాక్కొని "ఇవ్వాళ వాడిపని తేలుస్తా" అని బయటకు వెళ్లిపోయాడు ఆయన.

నేను అమ్మమీద పడి ఏడ్చాను. "అమ్మా! అమ్మా" అని పిలిచాను. ఇం కెక్కడి అమ్మ? అమ్మ నన్ను విడిచి పెట్టి వెళ్లిపోయింది.

నా ఏడుపులకు ఇంటి చుట్టుపక్కల వాళ్లు పోగయ్యారు. అమ్మని చూశారు. అయ్యని నానా బండబూతులూ కూశారు.

తెల్లవారి మా ఇంటికి పోలీసులు వచ్చారు. మా అయ్య అర్ధరాత్రి మేస్త్రీనికూడా ఇంచి ఎక్కడికో పరారయిపోయాడని సౌరుగువాళ్లు వాళ్లల్లో వాళ్లు చెప్పుకుంటుంటే విన్నాను. మాయిల్లుసోదా చేసి పోలీసులు వెళ్లిపోయారు. నాసంగతి ఆలోచించినవాళ్లు లేరు. నే నేం చెయ్యాలి? ఒకపొరుగమ్మ నన్నుచూచి జాలిపడి వాళ్లఇంటికి తీసుకు వెళ్లి నాలుగుమెతుకులు పెట్టింది. నాలుగు రోజులు ఆ అమ్మఇంటోనే తిని, అక్కడే పడుకున్నాను. నాలుగోరోజు సాయంకాలం వూరికి మైలు దూరంలో వున్న బావిలో మా అయ్యశవం తొరికిందని తెలిసింది. కొందరు పెళ్లాన్ని చంపి, మేస్త్రీని చంపి, పోలీసులకు భయపడి బావిలోపడి నచ్చిపోయాడని అన్నారు. మరికొంతమంది పోలీసులను చూచి పారిపోతుంటే వాళ్ల కాళ్ళు దంపి తమమీదకు రాకుండా బావిలో పడేశారని అన్నారు.

నన్ను చూచి జాలిపడిన ఆ అమ్మకు నేను తప్పనిపరి అయ్యాను. ఆ అమ్మకు అయిదుగురు సంతానం. అందులో ఒ పిల్లవాడికి నాకూ ఏడేడి కాదు. నన్ను ఎప్పుడూ ఏదో ఒకటి అంటూ వుండేవాడు. మా అమ్మనిగురించి నీచపుమాటలు అనేవాడు. కొద్దిరోజులు ఏమన్నా నేను మెదలకుండా వూరుకునేవాణ్ణి. కాని ఒకరోజు ఎదురు తిరిగాను. ఇద్దరం కొట్టుకున్నాం. నాకే ఎక్కువ దెబ్బలు తగిలినై. వాడు మాత్రం ఏడుస్తూ వెళ్లి వాళ్లఅమ్మకు చెప్పుకున్నాడు. అమ్మకు కోపం వచ్చింది. "తేరగా తిని కొవ్వెక్కినదానవ్రా నాకొడుకు" అని నన్ను చితక కొట్టింది. నేను ఎవ్వరితో చెప్పుకోను? అతనికి అమ్మవుంది. చెప్పుకున్నాడు. వాళ్లమ్మ కొడుకుని కొట్టాడనే కోసంకొద్దీ నన్ను చితకకొట్టింది. నేను ఎవ్వరితో చెప్పుకోను? నాకు అమ్మలేదు.

నాకు ఆఇంట్లోనుంచి పారిపోవా లనిపించింది. రెండురోజులు కాలవకట్టలూ, గుట్టలూ, చేలూ పట్టుకొని తిరిగాను. ఆయ్య పడిచచ్చిపోయిన బావిదగ్గరకు వెళ్లాను. దాని గట్టుమీద కూర్చున్నాను. లోపలకు తొంగిచూశాను. భయంవేసింది. అర్ధరాత్రి చీకటిపడి ఇంటికి వెళ్లాను.

గడపలోనే ఆ యమ్మ కనుపించింది. యముకలు విరిగినయ్యే అనుకున్నాను. కాని ఆ యమ్మ ఏమీ జరగనట్టుగానే, "పొంతకుండలో నీళ్లు కాగివున్నాయి. తోడుకునిపోసుకురా. అన్నంతిందువుగాని" అంది.

నా చెవులను నేనే నమ్మలేనంత విచిత్రంగా ఆమెను చూశాను.

"అట్లా చూస్తావేం? వెళ్ళు" అంది.

ఆరోజునుంచీ ఆయమ్మ నన్ను ఒక్కమాట అనలేదు. మా పోట్లాటల్లో కొడుకునే మందలించేదిగాని, నా న్నేమీ అనేది కాదు. ఏమంటే ఏం చేసుకుంటావో అని దుడుకుపడ్డట్టు వుంది. ఈపాపానికే నా కెందుకు పడికట్టాలి అని అనుకున్న ట్టుంది. మరునాడు ఈ మాటలే పొరిగింటి ఆబిడతో చెపుతుంటే నేను విన్నాను. కోసం వచ్చినప్పుడు తడి తగిలించినా ఆ యమ్మ మంచిదే. మంచిదికాకపోతే ఆనలు నావంటి వాణ్ణి ఎందుకు దగ్గరకు జేరున్నుంది? ఊళ్లో ఎవ్వరికీ పట్టంది తా నెందుకు పట్టించుకుంటుంది?

కాని నా న్నేం చెయ్యాలా అనే విషయం ఆమెను ఎప్పుడూ పీడిస్తూనే వుండేది.

ఆ యమ్మకు ఒకబుట్టం వుంది. ఆమె పట్టణంలో పంతులమ్మనని చెప్తూవుంది. అవ్వాళ ఆమె వచ్చింది. ఆబిడ ఆ యమ్మ ఏం మాట్లాడుకున్నారో!

"రేపు పట్టణం వెళ్దాం వస్తావా అబ్బాయి?" అని అడిగిం దా పంతులమ్మ.

"వస్తాను" అన్నాను. ఎక్కడెత్తే నాకేం? ఇక్కడ నాకు వున్న దేమిటి? అక్కడ లేని దేమిటి?

"అక్కడ బళ్లో జేరిపిస్తాను. చదువుకుందువుగాని" అన్నది.

తల్లి తండ్రి లేనివాళ్లకి అంటే దిక్కులేని వాళ్లకి ఆ పట్టణంలో బడివుందనీ, వారు అక్కడే అన్నంపెట్టి చదువుచెపుతారనీ చెప్పింది. అయితే ముందు కొద్దిగా డబ్బు కట్టాలని చెప్పింది. ఒక ఏభైరూపాయాలు ఆ యమ్మ ఇస్తే, తనొక ఏభైరూపాయలు యిచ్చి ఆబళ్లో చేర్పిస్తానన్న ది.

తరువాత చదువుకున్నన్ని రోజులూ అన్నానికీ బట్టకీ గానీ, చదువుకుగానీ ఏమీ కట్టవలసిన పనిలేదనీ, అన్నీ వాళ్లే చూసుకుంటారనీ చెప్పింది.

ఎక్కడ తెచ్చిందో ఆ యమ్మ ఏభై రూపాయాలు తెచ్చి ఆమెచేతుల్లో పోసింది. మరనాడు మే మిద్దరం పట్టణానికి బయలుదేరాం. ఆయమ్మకు, పాపం, నన్ను విడిచిపెట్టటం కష్టమే అయింది. కళ్లనెంట నీళ్లుపెట్టుకుంది.

మేము ఆ రాత్రంతా రైల్లో ప్రయాణం చేశాం. తెల్లవారి పదిగంటలకు ఒక పెద్దస్టేషన్లో దిగాం. నేను అంతకుముందు రైలుప్రయాణం చేసినవాణ్ణి కాదు. ఇంత పెద్ద భవంతీ, ఇంత మంది మనుష్యుల్నీ చూచినవాణ్ణి కాదు. నా కంతా గమ్మత్తుగా, గందరగోళంగా వుంది.

నన్ను తీసుకువచ్చిన పంతులమ్మ గేట్లో వున్నాయనకు టిక్కెట్టు ఇచ్చింది. "ఇక్కడే నుంచో అబ్బాయి. ఇవుడే వస్తాను" అని చెప్పి బయటకు వెళ్లింది. నేను అక్కడే నుంచున్నాను.

జనం తుకిడీలు తుకిడీలుగా వున్నారు; వెళ్తున్నారు. పక్కన మంచి మంచి బొమ్మలున్న బుక్కులు అమ్మేకొట్టువుంది. ఎదురుగా వున్న రోడ్డునిండాకార్లూ, లారీలూగోలచేసుకుంటూ వెళ్తున్నయి. వాటిపేరు నాకు అప్పుడు తెలియవు. తరువాత తరువాత తెలిసింది. అప్పుడు మాత్రం నాకళ్లను నేనే నమ్మలేకుండా చూస్తూ నుంచున్నాను. అట్లా ఎంతసేపు నుంచున్నానో ఏమో! గబుక్కున న న్నక్కడ నుంచోబెట్టి వెళ్ళినపంతులమ్మజ్ఞాపకంవచ్చింది. ఆబిడలాలేదు. ఎంతసేపు నిలబడిచూచినా రాలేదు. కడుపు కొరకొర మంటూ వుంది. రైలెక్కింతర్వాత ఇంత వరకూ నోట్లోకి ఒక మెతుకయినా వెళ్లలేదు. ఆమె ఏదో కొనుక్కు తింది. నాకు పెట్టలేదు.

నాకు ఏడుపు వచ్చింది. బిగ్గరగా ఏడ్చాను. నా ఏడుపుకి నాకే సిగ్గేసింది. కాని ఏడుపు ఆపలేకపోయాను. చుట్టుపక్కల నిలబడ్డవాళ్లంతా నన్నే చూస్తూ నిలబడ్డారు. ఎవరన్నా దయతలిచి పలకరిస్తారేమో అనుకున్నాను. ఎవ్వరూ పలకరించలేదు. కాసేపు నిలబడి చూసేవారు! ఎవ్వరి దారినవాళ్లు వెళ్లారు. గేట్లో వుండే టిక్కెట్టు తీసుకుంటున్న మనిషి, "పో ఇక్కడ నుంచో" అని గదమాయించి రెక్కపట్టుకొని ఈడ్చుకు వెళ్లి రోడ్డుమీదకు తోశాడు. ఎక్కడికి వెళ్లేటట్టు? ఏటు వెళ్లటట్టు? రోడ్డెమ్మటే నెమ్మదిగా నడిచాను. పంతులమ్మ ఎక్కడన్నా కనిపిస్తుందేమోనని ఆటూ ఇటూ చూస్తూ నడిచాను. ఇంతమందిని ఏ నాడూ చూసిఉండకపోవటం మూలాన, నాకళ్లకి మొగవాళ్లంతా ఒకేమాదిరిగాను, ఆడవాళ్లంతా ఒకే మాదిరిగాను కనిపించారు. రోడ్డుకి అవతలవున్న ఒక ఆడమనిషి కనిపించింది. పంతులమ్మే అనుకున్నాను. పరిగెత్తుకు వెళ్లి కాళ్ళు పాలేసుకున్నాను. ఆ మనిషి చిదరిలుచుకొని, తిడుతూ, నన్ను నెట్టివేసింది. "మురికివచ్చినాడా! కళ్లు కనిపట్టం లేదట్రా" అని వెంటనిగేటుట్టు కొట్టింది. ఆవ్వెవస్తారని తెలిసింది. బడంతా తుత్తరంచేశారు.

పంతులమ్మ కాదు, ఎవ్వరో! నాకళ్లు తిరిగినై. చెవులమీద చెయ్యిపెట్టుకొని గోడకు జేరగిలబడి నిలబడ్డాను. ఆమె వెళ్లిపోయింది.

అప్పుడు నాకు తట్టింది. పంతులమ్మమోసం చేసి వెళ్లిపోయిందని. న న్నెక్కడో జేర్పించి మమువుచెప్పిస్తానని చెప్పి, ఆయమ్మ దగ్గర డబ్బు తీసుకొని, నన్ను విరగడచేసుకొని వెళ్ళిపోయింది. పంతులమ్మ ఎవ్వరో నాకు తెలియదు. ఎక్కడ వుంటుందో అనలే తెలియదు. ఏం చెయ్యను? కాళ్ళు ఎక్కడకు తీసుకు వెళ్తే అక్కడకు నడిచాను.

పొద్దుగూక వచ్చింది. పొద్దున్నుంచీ పంపుల్లో నీళ్లుతప్ప కడుపులోకి ఏమీ వెళ్లలేదు. ఆకలి మండుతావుంది. కాళ్ళు తప్పకాళ్ళయినై, పక్కనే ఒక ఆమ్మి అన్నంపొట్లాలు కట్టి అమ్ముతావుంది. పొట్లం ఆరా, ఆణా. ఎక్కడిది?"బాబూ ఆకలి. ఒక పైసా ఇవ్వండి" అని ఇద్దరు ముగ్గురు పెద్ద మనుష్యులను అడిగాను. ఇ వ్వ లే దు. దగ్గరగా బస్సు ఆగింది. జనం త్రొక్కిసలాడుతూ ఎక్కుతున్నారు. ఆ జనంలో ఎవ్వరో ఒకరు ఇవ్వకపోతారా అని అక్కడకు వెళ్లాను. ఒకరిద్దర్ని అడిగాను. ఆంటే అడుక్కుతినడం మొదలుపెట్టాలన్నమాట? ఎవ్వరూ దయతలచ లేదు. నాకుదగ్గర్లో బస్సు ఎక్కటానికి ఒక పెద్దమనిషి లాంకోటు వేసుకొని నిలబడి వున్నాడు. ఆయన లాంకోటుజేబులోనుంచి రూపాయి కాగితం పైకి కనిపిస్తూ వుంది. ఏం చేస్తున్నానో తెలియకుండానే ఆజేబులోకి చెయ్యి పోనిచ్చాను. నన్ను పట్టుకున్నాడు. అక్కడ వున్నవాళ్లంతా తలోకదెబ్బా వేశారు.—"దొంగ ముండాకొడకా!" అన్నారు. దగ్గరవున్న పోలీసుని పిలిచి అతనికి అప్పగించారు.

అర్ధరాత్రి నేను పోలీస్‌స్టేషన్‌లోనే వున్నాను. తెల్లవారి నన్ను గదిలోనుంచి బయటకు తీసి, పెద్ద పోలీసుదగ్గరకు తీసుకువచ్చి నిలబెట్టారు. అక్కడ ఒకదొర వున్నాడు. ఆ దొరకు కొద్దిగా తెలుగువచ్చు.

"ఏడేనా?" అని అడిగాడు.

"అవును, ఈ పిల్లవాడే" అని జవాబుచెప్పాడు పెద్ద పోలీసు.

నన్నుగురించి అంతకుముందే మాట్లాడుకున్న ట్లున్నారు. నన్ను తనలడికి తీసుకువెళ్లాడు దొర.

ఆ బడి పట్టణానికి దూరంగా కొండలమధ్య వుంది. ఒకమైలుదూరంలో చిన్నవూరు వుంది. ఆ వూరునుంచి చదువుకోటానికి పిల్లలు వస్తుంటారు. నానాంటిపిల్లలు పదిమంది అక్కడే తిని అక్కడే చదువుకుంటూ వున్నారు.

ఆ బడికి నన్ను తీసుకొని వెళ్లిన దొరే పెద్ద. ఇంకా చిన్న దొరలు ముగ్గు రున్నారు. వాళ్లంతా కలిసి ఈ బడిని నడుపుతున్నారు.

పెద్దదొర పట్టణాన్నుంచి గొప్ప గొప్ప వాళ్ళందర్నీ తీసుకువచ్చి బడిని చూపిస్తూ వుండేవాడు. అప్పుడు దిక్కులేక అక్కడే తిని చదువుకుంటున్న మమ్మల్ని పిలిచి, మాసంగతులన్నీ చెప్పుమనేవాడు. నేను మా అమ్మసంగతి చెప్పేటప్పుడు, "ఆమె చెడూ జీవించే లెండి" అనేవాడు పెద్ద దొర. నాకుమనస్సులో చాలా కష్టం వేసేది. కష్టంవేస్తేమాత్రం చేసే దేముంది? అట్లాగే నాసంగతంతా వారికి చెప్పేవాణ్ణి. "పిలేగనక నన్ను దయతలచి తీసుకురాకపోతే, దొంగతనాలు అలవాటై ఈపాటికి ఏ జైల్లోనో వుండేవాణ్ణి" అని చెప్పేవాణ్ణి. నేను బస్సు ఎక్కే ఆయనజేబులోనుంచి రూపాయి కాగితం ఏ విధంగా దొంగిలించానో చెప్పేవరకూ దొర నన్ను విడిచిపెట్టేవాడు కాదు. మాసంగతులన్నీ చెప్పినతరువాత "ఇటువంటివాళ్ళు ప్రవర్తనను మార్చి మంచివాళ్లను చెయ్యటానికే ఈ బడి పెట్టాం. లేకపోతే వీళ్ళంతా దొంగలూ, తాగుబోతులూ, జూదర్లూ అయ్యేవారు" అని చెప్పేవాడు పెద్దదొర. గొప్పవాళ్లంతా వాళ్లకు తోచినట్లు చందాలిచ్చి వెళ్తుండేవాళ్లు.

ఈ మాదిరిగా నానంగతి చెప్పుకోవలసి వచ్చినప్పుడల్లా కష్టం వేసేది. 'మాఅమ్మ చెడ్డది, చెడూగా బతికేది' అని చెప్పవలసివచ్చినప్పుడల్లా కళ్ళల్లో నీళ్ళు తిరిగేవి. నేను చేసిన దొంగతనాన్నా గురించి చెప్పవలసివచ్చినప్పుడల్లా గొంతులో ఏదో పట్టుకున్నట్టు అయ్యేది.

కాని పిదాయాతన పెద్దదొర గుర్తించేవాడు కాదు. ఆయనకు మేము ఎంత చెడువాళ్ళమో, మా అమ్మలూ అయ్యలూ ఎంత చెడువాళ్లో చెపితేగాని తృప్తిగావుండేది కాదు. అట్లా చెపితేగాని తను ఎంత మంచివని చేస్తున్నదీ వచ్చిన గొప్పవాళ్ళకి అర్థపడదని ఆయన నమ్మకం. నిజమే కావచ్చు. కాని మా సంగతి? మేము లెక్కలోని వాళ్ళం కాం. మాకంటే మమ్మల్ని బతికించటానికి పోగయ్యే చందాలు గొప్పని, ఆయనకీ, ఏగొప్పవాడు వచ్చినా, ఆగొప్పవానిముందు మేము మాసిగ్గును పరచవలసిందే. నేను 'మాఅమ్మ చెడుది' అని చెప్పవలసిందే.

అలా చెప్పి అరోజంతా ఏడుస్తూనే వుండేవాణ్ణి. వారం పదిరోజులు నిద్రపట్టేది కాదు. అన్నం సంయించేది కాదు. కన్నుమూస్తే అమ్మ కనిపించేది. కళ్ళచెంట నీళ్ళు కారుస్తూ ఏడుగురా నిలబడేది. "నన్నుబలిమ్మకొసిబ్రతుకుతున్నావా?" అని అడిగిన ట్లుండేది. అప్పుడు ఈ బతుకు బతికిందానికంటే చస్తే ఒచ్చే ఇబ్బంది ఏమిటి అని అనిపించేది నాకు. బతకటానికి, "మాఅమ్మ చెడ్డది, చెడు జీవితం జీవించింది" అని చెప్పవలసివస్తే నేను, "పెద్దవాణ్ణయితే చెయ్యనిపని అనేది ఏ ముంటుంది? అట్లా దొర్లిపోయినవు రోజులు.

ఇవ్వాళ్ళ పొద్దున్న ఎవ్వరో గొప్పవాళ్ళు బడికి వస్తారని తెలిసింది. బడంతా తుత్తరంచేశారు. పిల్లలందరూ స్నానంచేసి, ఉతికినబట్టలు కట్టుకొని పదిగంటలకల్లా బడిహాల్లో హాజరు కావలసిందని చెప్పారు. ప్రతిరోజూ మేము స్నానం చేస్తే చేసేవాళ్ళం, లేకపోతే లేదు. మాకు రెండు జతలబట్టలు వుండేవి. ఒకటి కట్టుకొని ఒకటి పుతుక్కుంటూ వుండేవాళ్ళం. చిరిగితే మేపే అతుకులువేసి కుట్టుకునేవాళ్ళం. ఎవ్వరో గొప్పవాళ్ళు బడిని చూట్టానికి వచ్చినప్పుడు తప్ప మాసంగతి ఎవ్వరూ పట్టించుకునే వాళ్ళు కారు. ఎవరైనా వచ్చినప్పుడుమాత్రం అంతా సందడే.

పదిగంటలకల్లా మేము హాల్లోకి జేరాం. మేము జేరికొద్దీ వేసటికే దొరలూ, బడికి చూట్టానికి వచ్చిన గొప్పవాళ్ళూ వచ్చారు. వాళ్లల్లో ఒక్కఆడమనిషికూడా వుంది. బడినుంచి తులూ, బడి దిక్కులేనివాళ్ళపట్ల చేస్తున్నపని రికం వున్నదనేవిషయాన్ని మాత్రం మనం ఎన్నటికీ విస్మరించకూడదు.

ఈ కోళ్ళకు గొడవలతో నిమిత్తం లేకుండా కవు లెప్పుడూ తాము నిర్మించుకున్న పూవో ప్రపంచంలో విహరిస్తూ వుంటారని మనం సాధారణంగా భావిస్తూ వుంటాము. ఇందులో నిజం లేకపోలేదు. కాని కవికూడ సంఘజీవి అన్న విషయాన్ని విమర్శకుడూ మరవరాదు, కవీ మరవరాదు.

తాను సృష్టించుకున్న ప్రపంచంలోనే కవి ఎంతగా విహరించినా, తాను నివసిస్తున్న సమాజమూ, అందుకు సంబంధించిన విషయాలూ

రచన:

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ

అతని స్మృతి పథంలో మనులుతూనే వుంటాయి. అందువల్లనే ప్రాచీనులకాని, అర్వాచీనులకాని పౌరాణికగాథల్ని అభివర్ణించే సందర్భంలో కూడా తమ కాలపు సమాజం గురించి చూచాయగా నైనా పేర్కొనక తప్పిందికాదు. వారికి ఇలా కేవెప్పడం తప్పుకాదు. లేకుంటే అట్టి వ్రాతలు వలం అభూతకల్పనలుగా పరిణమిస్తాయి.

పోతనామాత్యుని భాగవతంనుండి ఈ కింది పద్యం పరిశీలిద్దాం.

"....."

దున్నపోదరిద్ర
పీడచే గడునొప్పి, పెదవులు దడుపుచు
శిశువు లాకటిచిచ్చుచే గృశించి
మలమలమాడుచు మానసం బెరియంగ
పల్కెదొరెవు మాకు పెట్టుమనుచు
పత్రభాజనవృతపాణులై తను జేరి
వేడిన వీనుల నూడినట్లు

ఇది కుచేలోపాఖ్యానంలోనిదని మనం సులభంగా చెప్పవచ్చును.

పై పద్యంలో తట్టుముట్టాడు పేదరికంతో నరకబాధల్ని చవిచూచిన కుచేలునిస్థితిగతులు ఎంతో దయనీయంగా వర్ణించబడ్డాయి.

కుచేలుడు ఆగర్భదరిద్రుడు కావచ్చును. కాని పోతన్నగారు వర్ణించినంత నిరుపేద అవునో కాదో గట్టిగా చెప్పలేము. తుదకు పోతన్నగారు కూడ చెప్పలేడేమో! అయితే కుచేలుని పేదరికాన్ని చూచివచ్చినట్లుగా ఎలా అభివర్ణింపగలిగాడు పోతన కవీశ్వరుడు? అని ఎవరైనా అడగవచ్చు. ఇందుకు సమాధానం చెప్పడం చాలాతేలిక. ఎందుకంటే, పేదరికి మనేది పృథ్వ్యాదినుండి ఈనాటి వరకూ మానవసమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యే. దరిద్ర పీడచే కృంగి కృశించిన సంసారి నన్నిటినో పోతన చూచివుంటాడు. ఒకరిదాకా ఎందుకు? పోతనామాత్యుడే పేదవా డని మన చరిత్రకారుల కథనం. కాగా, కుచేలుని నిమిత్త మాత్రంగా చేసుకుని తనకాలపు సమాజంలోని ఒక ముఖ్యవిషయాన్ని పోతన్నగారు కళ్లకు కట్టునట్లుగా తెలియజేశాడని మనం భావించవచ్చు.

ఒక ప్రాచీన తమిళకవి తన పేదరికంగురించి కుమణు డనే ఒక మహారాజుదగ్గర ఎలా మనవి చేసుకున్నా "పరికించండి.

"వంట వార్పులు వెనుకాడి, పాడువడిన పొయ్యిలోకుక్కగొడుగులు మెలిచె—మెతుకులకు మొగమువాచి బాలు రవ్వంబుపెట్టు మనుచు తల్లిని పీడింతు రనుదినమ్ము. వట్టిపోయినతనదు చన్నుల నిత్తు

ఊపరో చీకి సంబరమందనట్టి
పిల్ల నెదహత్తి దురకిల్లు తల్లిగాంచి
కుమిలి నిను చేరినాడ నో కుమారరాజ

ఇలా ప్రాచీనసాహిత్యంనుండి అలనాటి సమాజమునకు సంబంధించిన విషయాలను గ్రహించవచ్చు. కనుక ఒక్క విషయం నిశ్చయం. కొమ్ములు తిరిగిన కవియైనాసరే తన కాలపు సమాజాన్ని పూర్తిగా తోసివుచ్చలేడు. సంఘజీవిగా ఉన్నంతకాలమూ కవి తన సమాజాన్ని గౌరవించక తప్పదు.

నిజానికి సమాజమునకూ సాహిత్యమునకూ సన్నిహిత సంబంధం వున్నది. లోకకల్యాణాన్ని వుద్దేశించే సాహిత్యనిర్మాణం జరగాలి. లోక కల్యాణమన్నప్పుడుసామాన్యులూ సహ్రాబ్దులూ, పామరులూ పండితులూ,దరిద్రులూ ధనికులు—అందరి శ్రేయస్సుకు సంబంధించినదై వుండాలి.

మన ప్రాచీన కావ్యాలలో సామాన్యులైన పరూరాధిపీ ప్రవరులు, నిగమశర్మ, సుగాత్రశాలినులు మొదలైనవారిని గురించి మనోహరంగా చెప్పబడడం ఎంతైనా హర్షింపదగిన విషయం. కాని, రాజుల్ని అభివర్ణించేందుకు మన ప్రాచీనులు తమశక్తి సామర్థ్యాలను బహుళంగా వినియోగించారని పేర్కొనవచ్చు. అంతమాత్రాన వారినివిమర్శించడం సమంజసం కాదు. ఆనాళ్లలోని రాజకీయ సామాజిక పరిస్థితులు నమపరించే వా రాచిథంగా రచనలు తీశారని ప్రశాంతంగా ఆలోచించినప్పుడు మనం గ్రహించగలుగుతాము. పై పెద్దు ఆనాళ్లలో సాహిత్యోద్దేశం ఆనందసముపార్జనమని భావింపబడేది.

సాహిత్యాధ్యయనంవల్ల మానవుడికి ఆనందం కలుగవలసిందే. కాని, అదే సాహిత్యమునకు గలయేకైక ప్రయోజన మని భావించరాదు. సాహిత్యం మానవుడికి సంబంధించింది కనుకనూ, మానవుడు ప్రగతిశీలుడు కనుకనూ సాహిత్యం కూడా ప్రగతిశీలాత్మకమై వుండవలెనని చెప్పడం అసమంజసం కాదు. రోజులు మారినట్లుగానే సాహిత్యోద్దేశంలో కూడ ఈనాడు మార్పు ఏర్పడడంలో వింత యేమీ లేదు.

ఆధునిక సాహిత్యోద్దేశం సమాజ శ్రేయస్సాధన అని చెప్పవచ్చు. కనుక నేటి సమాజం ఎదుర్కొంటున్నసమస్యలూ, అవాంతరాలూ, పడుతున్న కష్టనష్టాలూ మొదలైనవన్నీ నేటి సాహిత్యంలో ప్రముఖస్థానం వహించాలి. ఆనగా సాహిత్యం సామాజిక జీవనాన్ని సజీవంగా చిత్రించాలి. అలా జరిగిననాడే సాహిత్యం సమాజంలోనికి చొచ్చుకొనిపోయి పండిత పామర రంజకమౌతుంది. వంగ కవులీవిషయాన్ని మునుముందుగా గ్రహించారు. కాబట్టే, వంగ సాహిత్యం మన దేశంలో బహుళ ప్రచారం గడించుకుంది.

ఈ సందర్భంలో నేటికి సరిగా యాభై యేళ్ల క్రితం గురజాడ అప్పారావుగారు తమ కన్యాశుల్కం ద్వితీయముద్రణ పీఠికలో సెలవిచ్చిన అభిప్రాయాలు నేటికీ మనకు శిరోధార్యాలుగా వున్నాయి.

"క్లిష్టమైన సాంఘిక పరిస్థితుల్ని ప్రదర్శించే ఆధునిక జీవితాన్ని నాటక కర్తలు తృటికి రించారు" అని ఆయన అన్నారు. వా రన్నది నాడూ నేడూ కూడ అక్షరాలా నిజం!

గురజాడ వా రన్నట్లు నేటికీ మనం సమకాలిక జీవితంనుండి ఇనివృత్తాలను స్వీకరించి రచనలు చేయడానికి మీనమేషాలు లెక్కిస్తున్నాము. ముందువెనుకలు చూస్తున్నాము. ఏమైనప్పటికీ సాహిత్యమునకూ సమాజమునకూ దగ్గరి చుట్టరికం వున్నదనేవిషయాన్ని మాత్రం మనం ఎన్నటికీ విస్మరించకూడదు.

చిన్నకథ:

ఆశ

శ్రీమతి ఆచంట శారదాదేవి

ఉన్నట్టుండి భోరున వర్షం కురిసింది.. అందాకా శుభ్రంగా అకాశం తెల్లగా మిలమిలాడింది. ఆ క్షణంలో అంత పెద్దవాన వస్తుందని ఎవరూ అనుకుని ఉండరు. ఆ ఉద్దేశంతోనే మూట చంకనపెట్టుకుని బయలుదేరింది, తను, ఎక్కడికి వెళ్లాలో తెలియదు. అయినా వూరు చేరాలంటే దీరుపడిన ఆ భారీవ్రాహనం దాటి రెండుమైళ్ళుపోతేనేగాని లాభంలేదు. ఆత్రపడి పట్టింది.

అప్పుడు సాయంత్రం నాలుగవుతుందేమో! ఎండ ఇంకా తీవ్రంగానే కాస్తోంది! మైదానం నుగం దాటేవరకూ, కారుమబ్బులు ఎటునించో ముంచుకు వచ్చింది, తనకు తెలియనే లేదు. తలపంచుకొని తనసంగతే ఆలోచించుకొంటూ నడుస్తోంది! నడవగా, నడవగా ఈకాన్నదూరం అయిపోతుంది! ఉరు మ్ముంది! ఆ తరువాత ఏమవుతుందో! ఆత్రపడ్డ తేలదంలేదు, ఎంత ఆలోచించినా!

ఉన్నట్టుండి ఉరుములతో, మెరుపులతో, వడగండ్లతో ధనధనా పడింది వాన. అంతకు ముందు నన్నుతుంపరకూడా లేదు. ఆ మైదానం నిండా ఉన్నవల్ల ముళ్ళుపొదలే! సగంసగంఎత్తు పెరిగి గుమ్మటాలాగ్గా కాళ్ళకు, కొంగులకు అడ్డుతగులుతూ ఉంటాయి. అంతేకాని ఎండా, వానకు ఆశ్రయమిచ్చి ఆదుకునేవి కావు. దూరాన ఏదో ముళ్ళుచెట్టే కొంచెం ఎత్తుగా ఉన్నట్లు కనిపించింది. దానికింద కాస్సేపు నిలబడితే కనీసం తలతడవదేమో! గబగబా ఒక్క పరుగున అక్కడకు వెళ్లింది. ఎంత ఆత్రత! కాస్త తడిస్తే ఏమో! ఏమి మమకారాలు! వూర్తిగా మునిగిపోతూన్నప్పుడుకూడా దెబ్బతగులుతుందేమోనని తంత్రక్కుకు తిప్పుకుంటూనా!

మమిటకొంగుతో వళ్ళు ముఖమూ తుడుచుకొని ప్రక్కకు చూచిం

ప్రసిద్ధ జానపద చిత్రకారుడు

శ్రీ కె. రాజయ్య

ఆంధ్ర దేశంలో జానపద చిత్ర కళాప్రపంచానికి మూలపురుషుడిగా పేర్కొనదగిన చిత్రకారులు అనేకులు గలరు. వీరిలో శ్రీ రాజయ్యగా రాణించిన తెలంగాణా, కర్నూలుకు జానపద సాంప్రదాయాల చిత్రణకు వీరిస్థైలి. గ్రామీణప్రజల జీవన విధానము వీరి ఆధార వస్తువులుగల చిత్రకళ దృష్టిలో పరికలించుచుండిన శ్రీ రాజయ్యగారికి చిత్రస్థైలిన స్థైలి అలవడింది.

ఆసేతు జీవనమన్నట్లుగనుండి పురాణేతిహాస చిత్రాలవలెనే అనేకమన్నట్లు జానపదచిత్రకళా స్థైలిలో వీరు చిత్రించారు.

రాజయ్యగారు 6—4—1925లో హైదరాబాదునందలి సిద్ధిపేట అనే గ్రామంలో జన్మించారు. జన్మతః పేదకాపుటింట్లో అనేకబాధలు సహించారు. ఆ బాధలు కష్టాలు నష్టాలు వారికి అతిబాల్యమునుండి అలవడిన చిత్రకళ శక్తినిమాత్రం తగ్గించలేకపోయాయి.

"నా చిత్రపటంలో ఏ పొరుగువారైన వ్యాఖ్యానించిన కొన్నిచిత్రాలు చూశాను. అని నన్ను చాలా ఆకర్షించాయి. వాటిని అనుకరించాను. అదే నాకు చిత్రకళపట్ల ఆసక్తి కలగటానికి ప్రధమం" అంటూ వారిబాల్యానాటి కళానుభూతుల్ని జ్ఞాపకంచేసుకుంటారు.

చిత్రకళాసక్తితో రెండవక్కటి చదువు దెబ్బ తిన్నది. ఎవరూ రెండు పడవల్లో ఒకేసారి ప్రయాణం చేయులేనట్లే — వారికి ఒక విద్య వ్యర్థమయింది. (దాయింగు మాస్టారు శ్రీ కుబేరుడుగారి సహాయం లభించింది. నిరంతరకృషివల్ల చిత్రలేఖనంలో ప్రవేశం, అనుభవం చిక్కాయి. బీజాపూరులో ఉన్న చిత్రకళాసక్తి హైదరాబాదు చిత్రకళాశాలలో ప్రవేశించటంతో దినదినప్రవర్ధమాన మయింది. 1943లో ప్రవేశించారు చిత్రకళాశాలలో. ఆర్థిక పరిస్థితులు నిత్యం కుంగదీస్తూ యుండేవి. స్వయంపాకంతోరంగులు లేక రంగు లుండే కాగితాలు లేక అనేక బాధలు సహిస్తూ చివరకు కాగుసుండేవాడా తరుపు బన్నారు. పేదరికం ఎంతప్రభావాతం కలుగచేసిందో తెలుస్తోంది. దీనివల్ల అటు కళాతేజస్సువైపు నడవాలనే ఉత్సాహంతో దరిద్రం కారుమబ్బులై క్రమ్ముకుంటూ నిరాశ జయిస్తూ సన్నిహితులు పోత్రదోలుతూ కళాజీవితం సాగిస్తున్న సమయంలో వీరికి విద్యార్థివేతనం లభించింది.

తరగ చిత్రకళాసక్తి పెరగింది. ప్రతితరగతిలోనూ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఈసమయంలోనే అజంతాను సందర్శించి ప్రతిచిత్రాలు చిత్రించారు. ఈ చిత్రాలు మరి ప్రఖ్యాతచిత్రకారుడు అజంతాలో చిత్రాలను పాడిచేయుచున్న కళాపతి అయిన శ్రీ జగాబుద్దిన్‌గారు ప్రశంసించారు. ఈ పరిశీలనారి స్వతంత్రతరమునపై అజంతాప్రభావం పడ్డది. ఈ ప్రభావంతో చిత్రాలు చిత్రిస్తున్నప్పుడే డిక్షనో డిగ్రీ లభించింది. అయినా వారికి సంతృప్తి కల్గుగలేదు. అనేకబహుమతులు నాటికే లభించెను.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు పర్యటించారు. ఆ పర్యటనలో తరతరాలుగా గ్రామీణ జీవితంలో అణగారిపోయిన కళని, జానపదకళా లక్ష్మిని పునరుద్ధరించాలని భావించారు. జానపదకళలో అనేక చిత్రాలు చిత్రించి ఆంధ్రజానపదచిత్రకారుల్లో ఒక రనిపించుకున్నారు.

1953—54 లో హైదరాబాదునందు జరిగిన అఖిలభారత చిత్రకళా ప్రదర్శనములో వీరి "గృహ పరిక్రమలు" "అలంకరణ" అనే చిత్రాలు ప్రశంసాపత్రాలు పొందాయి. ఇదే సంవత్సరము ఆలంపూరు చిత్రకళా ప్రదర్శనములో వారి "వసంతం" ద్వితీయబహుమతి పొందినది.

1955 లో హైదరాబాదు కళాప్రదర్శనంలో వారి "కమలవెల్లిత్తు" అనే చిత్రం హైదరాబాదు చిత్రమ్ము ప్రదర్శనశాలలోనికొనబడింది. ఢిల్లీలో "అన్నదాత" అనే చిత్రానికి ఉత్తమబహుమానం లభించింది. "పూజకు" అనే వీరిచిత్రంలో లోకసంస్కారధార్మము ప్రభుత్వముచే కొనబడ్డది. వీరి "కోలాటం" చిత్రం యుగోస్లేవియా మొదలైన ప్రదేశాల్లో ప్రదర్శింపబడి రష్యా ప్రభుత్వంచే కొనబడింది. చిత్రకారునిగా వీరివిజయాలు అనేకం అవన్నీ వీరిచిత్రానికి తార్కాణం. ఇంతవరకు వ్రాసినవే చాలు. "రాధాకృష్ణ" చిత్రంమాత్రం అలంకరణ స్థైలియం దాక పరిష్కారం ఆకర్షిస్తున్నది. దీనిలో వీరువాడిన రంగులూ రేఖలూ వారి ప్రత్యేకతను చాటు తున్నాయి. ఈ ఒక్క చిత్రం తాలూకు విజయాలే వీరి చిత్రకళా పటిమను వేనోళ్ళ చాటుతున్నాయి.

1959 లో గ్వాలియర్‌లో జరిగిన అఖిలభారతీయ చిత్రకళా ప్రదర్శనలో "పంట" అనే చిత్రం ఉత్తమబహుమానం పొందినది. "అంపశయ్య" అనే మధోచిత్రం ఈ సత్వరంలోనే ప్రదర్శచిత్రంగా ఎన్నిక అయింది. ఈ చిత్రంలో చిత్రకారునికి గల పౌరాణిక అభిరుచి వ్యక్తమవుతోంది. చిత్రకారుడు తన చిత్రములో కపురవ పాండవుల అంతర ద్వంద్వసమను అదిక సూక్ష్మతావద్దతితో చిత్రించాడు.

అందుకే ప్రఖ్యాత కళా విమర్శకులు అయిన ఎ. ఎస్. రామన్‌గారు యిలా అన్నారు:

"రాజయ్య చిత్రాలు ఆంధ్ర కర్నాటక సాంప్రదాయాల మిశ్రమం. కర్నాటకత్వమే అధికం. రంగులెంత స్వంతమైనవో రేఖల కల్పన అంత స్వతంత్రం."

రాజయ్యగారు తమ స్థైలిలో రాసు రాసు ఆంధ్రత్వమునే అధికంగా కనబరుస్తున్నారు.

అనేకపత్రికలలో ప్రచురింపబడ్డాయి వీరి చిత్రాలు. విశేష ఆదరాన్ని చూరగొన్నాయి. ఇంతకంటె కళాకారునికి కావలసినదేముంటుంది?

ప్రఖ్యాత కళా విమర్శకుడైన పద్మనాభన్ టోంపేగారు 'రిడియ్' లో వ్రాసిన వాక్యాలతో వ్యాసం ముగిస్తాను.

"రాజయ్య ఆంధ్ర జానపద జీవన సమస్యలను ప్రస్ఫుటీకరిస్తూ జానపదస్థైలిలో చిత్రరచన చేశాడు. అతి చిన్న వయసునందే పరిపక్వమందిన వీరిచిత్రకళాలోపద్రతి గొప్పది. సహోదయ చిత్రకారులకుమార్గదర్శకుడై మరిన్ని చిత్రాలను చిత్రింప గలరని ఆశించుదాం.

(శ్రీ కల్యాణ్ప్రసాద్‌శర్మగారి హిందీ వ్యాసాలానికి అనువాదం)



చిత్రకారుడు : కె. రాజయ్య

"రాధాకృష్ణ"

"గ్రామ నారీమణులు"

"కాలరుబ"

"స్వతంత్రోత్సవ"



"అంపశయ్య"

వ్యాసపుష్పం

వెంకన్న కావురం

(నాటికల సంపుటి)

రచన: శ్రీ కుడిగొండ లింగమూర్తి.

ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణలయం, విజయవాడ 2. 103 పేజీలు, వెల రూపాయిపావలా.

ఇందులో వెంకన్నకావురం కాక పెళ్ళిమూపులు, త్యాగం అనే మరి రెండు నాటికలున్నాయి.

రచయిత 'మనిషి మనిషి'చేస్తూ ఆయన ఇటీవల మానవ నాటకాలతో ఆయన రచయితలకు ఇలు నిటీనిటులకు చాలా అన్యాయం జరుగుతున్నదని, వాళ్ల విషాద దుర్భర స్థితులను అభివర్ణించారు. ఆ యాతనలను మౌనాక రచయిత మనస్సు చివుక్కుమంది. రెండు మూడు అక్షరాలు కూడా రాలేదు. ఏతిల్పితంగా రచయిత మనస్సు ఉద్రేకంతో పొంగి వివిధ తత్వాల సంఘర్షణలో (రచయిత చెప్పినట్లు) ఈ రచనలు ఉద్భవించాయి. ఇందులో వెంకన్న కావురం, పెళ్ళి మూపులు, త్యాగం నాటికలు పరుగుగా శ్రీయుతులు కె. వి. రెడ్డి, నాగయ్య, జగ్గయ్య వ్యాపారంతో అల్లాడి, అలమటించి తుదకు తమ ఆత్మీయులను పిల్లకుటుంబాలకు బలియిచ్చి రచయిత నేత్ర ప్రజలకు అంకితం యిచ్చారు. రెండవ నాటిక పెళ్ళిమూపులకు మూలం (ప్రీస్ట్ ట్రాపిక్ "ఇన్‌స్పెక్టర్ జాల్స్" పేరిట రెండూ నాటికలు. మొదటి రెండూ — అంటా — వెయిన్న కావురం, పెళ్ళిమూపులు స్త్రీ పాత్రలు లేని నాటికలూ, ప్రదర్శన యోగ్యాలు. మూడవది కాదు.

వెంకన్న కావురాన్ని ఇదివరకే ఆంధ్ర నాటకకళా పరిషత్తు, తదితర పోటీలలో రచయితా, ప్రదర్శనకూ బహుమతులు పొందాయి. పెళ్ళి మూపులు స్త్రీపాత్రలు లేకుండా మానవ ప్రకృతుల్లోని బేసు వెడి, పాఠకుల్ని. త్యాగం పాపులేదు.

వెంకన్న కావురంమాత్రం పోటీ పరిస్థితి సంభావనల్లో, రచయిత చెప్పినట్లు నిజజీవితపు ప్రతిబింబంగా కన్పిస్తుంది. సంభావనలు సహజంగా, సులుకబోలికి పస్తేటట్టూగా ఉంటాయి. సన్నివేశాలు బాగా పుంటాయి. నాటకరస్థితా అయితే పాత్రలు వాటి అభిప్రాయాలాంకంటె, ప్రతి ముఖ్యపాత్రలు అగ్గర్వుంది, పాఠకులపరూ రచయిత ఆదర్శాలతోనే, రచయిత ఉద్రేకాతోనే ఆతుకుతాయి. ఆయన చెప్పదలచినదాన్ని చెప్పి పొమ్మనగానే పోతాయి.

అయితే, సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాత్రలు ఉంచిలోని పాత్రలు. పాటలు లేవు. కర్తృముదాలు వున్నాయి. జనానికి అలవాటయినట్టు జానపద పాత్రల పోరణిలో రచన సాగింది. గాయకుల్ని పిలవాలి చేసుకుని సంవాదం కాకేద్దామని కుర్రవాళ్ళు, చివరికి పరిభాషాతజ్ఞుడైన దుష్టుని కథ అది.

శ్రీ ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రిగారి జీవిత చరిత్ర

ఇప్పటికే చిన్న పొత్తము వెలువడింది. దాని పేరు "శ్రీ ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రిగారి జీవితచరిత్ర. రచయితలు శ్రీ శాస్త్రిగారి దౌహిత్రులు శ్రీ చేమల శ్రీరామచంద్రమూర్తిగారు ఎం. ఎ.(ఆనర్సు),బి.ఎల్.(ప్రభుత్వకార్యదర్శి శ్రీ శాస్త్రిగారి కుమార్లు శ్రీ ఆకుండి వేంకట శాస్త్రిగారు, పిఠాపురం, సదస్యులు, కాకినాడ, పిఠాపురం గోదావరి జిల్లా, వెల 0—50 నయాపైసలు, పుటలు 50. శ్రీ శాస్త్రిగారిని గురించిన పై విషయము అన్నారు ఆ గ్రంథమునుండి గ్రహింపబడినదే. శ్రీ శాస్త్రిగారి జీవిత విశేషములను ఇందు సంక్షిప్తముగా తెలిసికొనదగినదే. సాధారణ ప్రజలు పీయూషధారలు గ్రోలినట్లు ఆనందించి యుందురు. కాని వారికి ఆ భాగ్యములేదు. అయినను ఈ చిన్న పొత్తము శ్రీ శాస్త్రులవారి జీవితగ్రంథ గుదాలింపుటలో అతిశయోక్తి లేదు. శ్రీ శాస్త్రులవారి అముద్రిత గ్రంథములు ఏ ఆకాడమీవారో, యూనివర్సిటీవారో ముద్రింపదగినవి. ఆ యా గ్రంథ విశేషాలను ఆత్మదర్శనులు వెల్లడిచేయదగినవి. ఆ ప్రయత్నమునకు నాందిగా ఈ చిన్న పొత్తము ఉపకరింపగలదు.

గీతాశాస్త్రమనుసృత్య

రచన: పి.ఆర్. రామానుజాచార్యులు, వెల 50. న.పై. ప్రతులకు: విజ్ఞానాభ్యుదయనిధి మంగళగిరి.

శ్రీ గీతా సహస్రమ్

రచన: శ్రీ గుమ్మలూరి లక్ష్మీనృసింహశర్మ, వెల: 50 న. పై. ప్రతులకు: ది కింగ్‌లు బిజీ, గోల్ బజార్, కరీంనగర్.

ఆనందరాయలు

రచయిత: 'యువకవిరాజ' పిల్లలమర్రి వేంకటరత్నం కవి. వెల:ఒక రూపాయి, ప్రచురణ: ప్రజా సాహిత్య కళా పీఠం, విజయవాడ.

మాకూ వున్నయి స్వగతాలు

(5 వ పేజీ తరువాయి)

చెప్పి ముక్కల్ని దగ్గరకు పిలిచాడు పెద్ద దొర. నాకాళ్ళు వణికినై.

"పిల్లందరూ దిక్కుతోచనివాళ్ళే. చెడు జీవితాలకు అలవాటుపడ్డవాళ్ళే. తాము చేస్తున్న నేరాలకు వాళ్ళను పోలీసువాళ్ళు పట్టుకుంటే మేము తీసుకువచ్చి చదువు చెప్పుతున్నాం. పిల్ల జీవితాలు ఇప్పుడు పూర్తిగా మారిపోయినై. ఇక్కడ తేరకముందు వాళ్ళ జీవితాలు ఎట్లా వుండేవో వాళ్లే చెపుతారు, వినండి" అన్నాడు పెద్దదొర.

గొప్పవాళ్లంతా చెపులు రిక్కించి వింటున్నారు. నేను అడమనిషివంక చూశాను. ఆమె పీకి సర్దుకొని కూచుంది—మాదెడు బతుకులు వింటానికి. ఒక్కొక్కరూ చెపుతున్నారు. మధ్య మధ్య 'అయ్యో' 'పాపం' అని అంటూ వున్నారు గొప్పవాళ్ళు. నాపంతు వచ్చింది.

"ఈ పిల్లవాడి బ్రతుకు మీరు వినదగింది" "చెప్పు" అన్నాడు పెద్దదొర.

నేను మెదలకుండా నుంచున్నాను.

"చెప్పు అబ్బాయి" అంది ఆడమనిషి.

"తనజీవితం తలుచుకుంటేనే ఏడుపు వస్తున్నట్టున్నది, పాపం.... మాశాత, ఎట్లా కళ్లవెంట నీళ్లు పెట్టుకుంటున్నాడో ?" అన్నారు ఒకరు.

"ఈ పిల్లవాడితల్లి చెడ్డది. తండ్రి చెడ్డవాడు. బ్రతికినన్నాళ్లూ చెడుగా బ్రతికి చచ్చిపోయారు. ఈ పిల్లవాడుకూడా తలిదండ్రులకు మళ్లేనే చెడుగా బతకటం మొదలుపెట్టాడు. మేము రక్షించి తీసుకువచ్చాం" అన్నాడు పెద్దదొర.

"పాపం" అన్నారు అంతా.

"చెప్పబ్బాయి నీ సంగతి" అంది ఆడమనిషి.

"నేను చెప్పను" అన్నాను.

"ఈ! చెప్పు" అన్నాడు పెద్దదొర.

"నేను చెప్పను", అన్నాను. పిల్ల అమ్మల సంగతి, పిల్ల అయ్యల సంగతి పిల్లందుకు చెప్పుకోరు అతుకున్నాను. చెప్పుకుంటే బాగుండును అనిపించింది. వినా అనిపించింది.

ఆ ఆడమనిషి నన్ను దగ్గరకు తీసి, "చెప్పు అబ్బాయి" అన్నది. నాకు ఆలిడచేతులు చల్లగా తగిలినై. మాఅమ్మ జ్ఞాపకం వచ్చింది. ఇక అక్కడ నిలవలేకపోయాను. పెల్లలికి పస్తున్నా ఏడుపును బిగబట్టుకొని గదిలోకి పరిగెత్తాను.

గదిలోకి వచ్చిన పిల్లలు వెళ్లిపొయ్యారు. ఇక నేనే ఆగదిలో వుంది. పిల్లలు చెప్పిన మాట నిజమే. ఇకపెద్దదొర నన్నిబడిలో వుండనివ్వడు. నేను ఎజారు కెక్కవలసిందే. ఎక్కుతాను. తప్పేది ఏ ముంది? అనుకున్న. తినవలసిందే. తింటాను. తప్పేది ఏముంది? నేడులు కొట్టవలసిందే. కొడతాను. తప్పేది ఏముంది? అప్పుడు నాకు తెలిసివచ్చింది. మా అయ్యలో ఏమున్నా చెడూ, మా అమ్మలో ఏమున్నా చెడూ వుంటే దానికి కారణం ఎవ్వరో! కారణం పిల్లే—ఇటువంటివాళ్ళే.

ఆశ

(5 వ పేజీ తరువాయి)

ఎందుకో తరచూస్తాలు ఈ అప్పకు చెబితే పరవాలేదనిపించింది తనకు. తనను విమర్శించటానికానీ, ఆక్షేపించటానికానీ అప్పకు తీరిక, ఓపిక రెండూ ఉండవు. అనుపరంగా లక్కరలేని కాఫీ త్రాగుతూనో, పేపరుతూనో, లందరి సంగతి చెప్పుకొని ఆక్షేపించటానికి అభ్యస్త సంతలు కొందరికి మాత్రమే సాధ్యం!

"ఎక్కడ్నుంచి, యూడుంచావు ?" అప్ప మళ్ళీ అడిగింది.

పిచ్చా! ఎప్పుడు ఉండుంటే! అంటా అలా చదివేయి. ఎందుకో తనకు ధైర్యంగానే ఉన్నది. తనకు మళ్ళీ ఎక్కడైనా ఉద్యోగం దొరుకుతుంది. తనకు కొడుకు పుడతాడు. మురళి తనను వెతుక్కుంటూ వస్తాడు! ఈ కలల అందలు పట్టుకొని తాను ప్రపంచమంతా ఒంటరిగానే తిరుగగలదు. యుగయుగాలు కనిపెట్టుకొని ఉండగలదు!

"నాకు కొడుకు పుడతాడు" అన్నది తాను, అప్పతో ఎంతో ఉత్సాహంతో!

ముసలమ్మ నొచ్చుకుంది:

"ఆ! కొడుకు పుడతాడు! పెరిగి పెద్దోడవుతాడు. పిల్లనిచ్చితే ఓ అమ్మ ఆదిని జూసి నవ్వుతాడు! అంతే! నీ కొంగొదిలేసి దానికొంగుచుట్టుకుంటాడు. అంతే! మల్లా కాళ్ళూ చేతులూ కట్టిపుల్లలే మిగుల్తాయి, మనకు" అన్నది.

ఏమిటో! సొంతగొడవ కాదులే! తనకు అర్థం కాలేదు. ముందుకు అడుగువేస్తే ఎదురు నుండా నెలవంక, ఒక్కనక్షత్రం, అంతే స్వాగతం చెపుతున్నాయి. ఎందుకో హృదయం ఆనందంతో నిండిపోయింది.

వ్యాసపుష్పం

రంగులబొమ్మ

(పిల్లల రచియ)

రచన: రాజేంద్ర, ప్రచురణ: సర్వోదయ పబ్లికేషన్సు, పార్టుబూరు, 48 పేజీలు వెల: 75 నయా పైసలు.

ఇప్పటి పుస్తకాల ప్రచురణకి అర్థత అమ్ముడుపోయే కాపీల సంఖ్య, రచయిత పలుకుబడీనే. రచన గొప్పతనాన్నిబట్టి ప్రచురణకి వూనుకునే అవారం విప్పుతోపోయింది. ముఖ్యంగా పిల్లల కథలు అనగా రాయడం లేదు. సర్వోదయ పబ్లికేషన్సు ఇటీవలోనే కాస్తధైర్యంతో రాజేంద్రగారి పిల్లల కథల సంపుటి వెలువరించారు. ప్రచురణకర్తల మొదటి సాహసమయింది. ఈ ఒక్క చిత్రం చాలా అందంగా, పుస్తకం పిల్లవిగా, పిల్లలకు ఆకర్షించేదిగా వుంది. పిల్లల అభిరుచులు పెరిగి రాష్ట్రంగారు 8 కథలు వ్రాశారు. అన్నీ పిల్లలోపదంగా, సరళంగా ఉన్నాయి. కొన్ని పిల్లకథలు, కొన్ని రాజుల కథలు, 'రామయ్యపంతులు', "రాజుగారి భయము" లాంటి కథలు పిల్లలకు మందిలిగా చెప్పేవిగా వున్నాయి.

ముద్రణ అందంగా ఉంది. సూరాలాలు పెరిగే యీ కాలంలో పిల్లలకు ఇలాంటి పుస్తకాలు విస్తరించినా కారాదు. సర్వోదయ పబ్లికేషన్స్ వారు చేసిన ఈ ప్రయోగానికి అభినందనీయులు. — మారుతీరావు.

"సమోదయ"

(పక్షపత్రిక)

సంపాదకులు: శ్రీ పి. కృష్ణమూర్తి, 12 పేజీలు ఎనిమిదవ 25 నయాపైసలు, ప్రచురణ: నాగార్జున్ స్టేషన్‌రోడ్, హైదరాబాదు.

ఇతనాక్షి యిప్పుడు పిల్లపక్షి, పురుషుల కుంటున్న తెలుగుపాఠకులకు తగిన్న పత్రికలు అందజేయడం లేదు. ఒకవేళ ఉన్నా అవి వ్యాపార పరంగా తమ ప్రయోజనం ప్రేరేపణలకు కాని ఉద్యమాన్ని ఇబుద్ధిగలేనగా కాక వ్యక్తిగా పర్యాన్ని నమర్థించేగా మనుగుతున్నాయి. వాదాన్ని యిలాంటి వ్యక్తిగతాలు తేలుందా పరిపుయినంతవరకు ఇతోధికకృషి సాగిస్తున్నవొక్కటి పత్రికలో 'సమోదయ' ఒకటి చెప్పవచ్చు.

కార్యాలయానికి చేరిన ప్రిసిలో 'తెలుగు సంపర్క ప్రదాత' వ్యాసం యువకుర్ల నాగేశ్ సాహిత్యాన్ని, పవిత్ర గతుని ఉద్యోగ సర్వం మొదలైన ఉత్తమరచనలున్నాయి. ఇలాంటి పత్రికలకు ప్రోత్సాహం ఎంతో అవసరం.

విశాఖ 'సాంస్కృతిక వార్షోత్సవ" వార్షిక సంచిక

సంపాదకులు: శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, శ్రీ ఆకెళ్ల కృష్ణమూర్తి:

మళ్లీ దేశంలో నాటకకళ కొత్తదివుర్లు చేస్తున్నది. దశాబ్దాలుగా పేనుకబడి, దాదాపు విస్మరింపబడిన నాటకరంగం మళ్లీ కొత్త కళలు సంతరించుకొని, నవనవోన్మేషమతవున్నది. ముఖ్యంగా ఆంధ్రదేశంలో అన్ని దోట్లా ఈ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్నది.

గత నెల విశాఖపట్నంలో జరిగిన సాంస్కృతికవార్షోత్సవాల సందర్భంలో శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, శ్రీ ఆకెళ్ల కృష్ణమూర్తి గారి సంపాదకత్వంలో వార్షిక ప్రత్యేకసంచిక వెలువడింది. ముఖ్యంగా శ్రీ శ్రీనివాస్ బాన్కురరావు గారి ముఖచిత్రం సంచికకు ప్రత్యేక అందాన్ని చ్చింది.

దీనిలో విశాఖసంస్కృతిసాహిత్య సింహావలోకనం, ఆచార్య పి. సాంబమూర్తిగారి, తంజావూరు సంగీత స్థానాలు' గురించి వ్యాసం,— 'ఆధునిక తెలుగు నాటకం'పై శ్రీ ఎమ్. ఎస్. వై. శాస్త్రిగారి వ్యాసం, 'నృత్యంలోసంగీతం' అన్న పేరిట శ్రీ వై. సత్యనారాయణ గారివ్యాసం వున్నాయి.

సాంస్కృతికసంఘం గతమూడేళ్ళుగా జరిపిన కార్యక్రమాల వివరా లున్నాయి. దేశంలో దాదాపు అన్నిప్రాంతాలనుంచి సంగీత, నృత్య, నాటక రంగాలలో పేరుగడించిన ప్రముఖులంతా ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. సంచిక వివరాలుబట్టి ఈ సంవత్సరం ఉత్సవం అత్యంత మనోహరంగా జరిగినట్టు అర్థ మౌతున్నది.

స్థానిక సాంస్కృతిక సంస్థలూ, ప్రముఖ వ్యక్తులూ గురించినవివరాలను కన్నులగా పొందుపరిచారు.

ముద్రణ బాగుంది.

—మారుతీరావు

"చిత్తు కాగితాలు కొంటాం"

రచన: సీతంరాజు, పేజీలు: 50, వెల: 75 నయాపైసలు, ప్రచురణ: చంద్రాపబ్లికేషన్స్, విజయవాడ

ఇది స్త్రీపాత్రలేని సాంఘిక నాటిక. 7 పాత్రలు వున్నాయి. 8 పేజీల కథలు, నవలలు వ్రాసిన ఒక ఆధునిక రచయిత, రీడీలుకుకూడా డబ్బులులేక, రచనలమీద పరిక్షిస్టుల్ని, చిత్తు కాగితాలు కొనేవాళ్ళకి, వాటిని అమ్మేవాళ్ళకు మధ్య కుంటారు. ఇంతలో ఒక సన్నివేశం వచ్చి ఆదుకుంటారు. చివరికి ఆ యువరచయితకి కాస్తకీర్తి రావడం, వెన్నెలాలుపడుతూన్నా లభిస్తాయి. 8 పేజీల కథలన్ని ప్రచురిస్తాయి అని పరిగ ఉసిలాడు.

రాజముద్రిక

రచన: సీతంరాజు, పేజీలు 50, వెల: 75 నయాపైసలు, ప్రచురణ: చంద్రాపబ్లికేషన్స్, విజయవాడ

ఇది జానపద నాటిక. రాజు, మంత్రి, రాకుమార్తె, నాయకుడు, విలన్, అతని తెలివాడు మొదలైన ఐదుగురు పాత్రలు. పాటలు లేవు. కర్తృముదాలు వున్నాయి. జనానికి అలవాటయినట్టు జానపద పాత్రల పోరణిలో రచన సాగింది. రాజుగారిని వివాహం చేసుకుని సంవాసం కాజేద్దామని కుర్రవాళ్ళు, చివరికి పరిభాషాతజ్ఞుడైన దుష్టుని కథ అది.

చంద్రికా సబ్బు

(పౌషధీపుష్పములు అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే దర్శాన్ని పుదుపుగానుంచి మానా తంగేలు, పిగ్మెంటు, మచ్చలు మొదలైన దుర్మార్గాలుపుండి కాపాడును. క్రమంతప్పకుండా క. సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, పౌషధీపుష్ప సబ్బుగాను; చంద్రికసంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్దస్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:—

ఎస్. వి. ప్రొడక్ట్సు కరింజాకూడ - కేరళ రాష్ట్రం.

రీటా మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!

కేశములను ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.

మనోహరమైన, నల్లని, నిడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది లోకాలే లేదు. దీనికి రీటాపై ఆధారపడండి....అంతేగాక ఇది బట్టతల, చుండ్రు, నెరయుట రానీయదు. రీటాను కొద్దిరోజులే తేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.

రీటా

అందమైన కేశములను పెంచును

ప్రతిచోట దొరకును

ఏజెంటు తంపెని: ముద్రాసు.

R 2-760



IAEC (Hyd) Limited.

గన్ ఫౌండ్రి, హైదరాబాద్ — ఎ. పి.

బ్రాంచి: 5-1-38 రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్.

అసోసియేటెడ్ ఆఫీసులు:

బొంబాయి, మద్రాసు, కలకత్తా, బెంగుళూరు, న్యూఢిల్లీ.